

సామాజిక సమస్యలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప అర్బన్

సామాజిక సమస్యలపై అవగాహన అవసరమని వైవీయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్. సునీత, డాక్టర్ కె.లలిత అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. సునీత ఆధ్వర్యంలో పెండ్లిమర్రి మండలం ఇసుకపల్లిలో శనివారం ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ కె. లలిత, ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ నేతృత్వంలో మిట్టమీదపల్లి గ్రామంలో మొక్కల నాటి నీరు పోశారు. మొక్కల పెంపకం వల్ల భవిష్యత్తు ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. రెండు యూనిట్లు కలిసి 'సోషల్ మీడియా' వినియోగం వల్ల బాలికలకు ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాల గురించి వివరించారు. సోషల్ మీడియా ఉచ్చు నుంచి బయటపడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వలంటీర్లు పాల్గొన్నారు.

విఆర్ఎలకు వేతనాలు పెంచాలి

- గౌరవాధ్యక్షులు మనోహర్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

విఆర్ఎలకు వేతనాలు పెంచాలని విఆర్ఎ యూనియన్ జిల్లా అధ్యక్షులు మనోహర్ డిమాండ్ చేశారు. జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని పెద్దముడియం, జమ్మలమడుగు, కొండాపురం, ముద్దనూరు, రాజుపాలెం మండలాల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం విస్తృత సమావేశం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. సమావేశానికి గురు మోహన్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మనోహర్ మాట్లాడుతూ విజయవాడలో ఈనెల 15న నిర్వహించే విఆర్ఎల ఆందోళన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సేవకులకు ఎనిమిదేళ్లుగా ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాత ముత్తాతల కాలం నుంచి పని చేస్తున్న గ్రామ సేవకులకు తీరని అన్యాయం జరిగిందని విమర్శి ంచారు. గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం వేతనాలు పెంచకపోవడం బాధాకరమైన తెలిపారు. అర్హులైన వారికి అటెండర్, వాచ్ మెన్, విఆర్ఒ, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్, వాచ్మెన్ వంటి ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. నామినీలను గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లాగా చేయాలన్నారు. గ్రామ గ్రామాన రక్షక బటులు లాగా పనిచేస్తున్న గ్రామ సేవకుల ,బాధలు ,కష్టాలు వర్ణన తీతమని తెలిపారు. అలాంటి గ్రామ సేవకులకు ఇళ్ల స్థలాలు, భూములు ఇవ్వకపోవడం కూడా దారుణమని తెలిపారు. టి.ఏ ,డిఏలు ఇవ్వడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళన చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. కార్యక్రమంలో విఆర్ఎ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర, వెంకటపతి ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ, జిల్లా నాయకులు మద్దెల రవి, వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడు, ప్రతాప్, ప్రసాదు, మహ్మద్ బాషా, సుబ్బ రాయుడు, డివిజన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ప్రసాద్, సుబ్బరాయుడు మండల అధ్య క్షులు ఉపాధ్యక్షులు ప్రతాప్ , రామసుబ్బయ్య ప్రధాన కార్యదర్శి కాజా హుస్సేన్ కార్యదర్శి శాంతయ్య పెద్దముడియం మండలం సుబ్బరాయుడు విఆర్ఎ నాయ కులు , కార్యకర్తలు సిఐటియు గౌరవ అధ్యక్షులు గోపాల్ దాస్. ఏసుదాసు పట్ట ణ ఉపాధ్యక్షులు ఎ.వినయ్ కుమార్ సిఐటియు నాయకులు నాగన్న సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

ప్రజాశక్తి - కడప అర్బన్


జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సమగ్ర శిశు అభివృద్ధి అధికారి వాణి మాట్లాడుతూ అంతర్జాతీయ బాలిక దినోత్సవం ముఖ్య ఉద్దేశాన్ని, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం ప్రొటెక్షన్ ఆఫీసర్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి జి.సునీత మాట్లాడుతూ చైల్డ్ లైన్ అందిస్తున్న సేవలు, బాలల న్యాయ చట్టం, బాలికలకు విద్య ప్రాముఖ్యత గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. సూపర్వైజర్ మాబు చాను పిల్లల రుతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత గురించి వివరించారు. సూపర్వైజర్ సరిత సైబర్ నేరాల గురించి ఎలా మోసాలు చేస్తున్నారో తెలిపారు. ప్రస్తుతం నెట్లో మోసాల గురించి పిల్లలు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రభ, ఇంగ్లీష్ టీచర్ విజయ కుమారి, పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం పరిష్కరించుకొని పిల్లలకు వకృత్వ పోటీలు నిర్వహించారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బాలికల వసతి గృహంలో కడప సమగ్ర శిక్ష నుంచి జిసిడిఒ దారుల ఆరోగ్య మేరీ, కౌన్సిలర్లు విద్యార్థులకు బాలికల హక్కులు, బాధ్యతలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ బాలిక దినోత్సవం ప్రతి సంవత్సరమూ అక్టోబర్ 11న నిర్వహిస్తారని తెలిపారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ సమానతలు, వివక్షతోపై అవగాహన కలిగించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్డబ్ల్యుఒ ఎం.శ్రీలత, కౌన్సిలర్ డాక్టర్ బి.శిల్ప పాల్గొన్నారు. **వేముల** : మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం ఐసిడిసి సూపర్వైజర్ కె. హసినా ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో బాలికలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదివి అన్ని రంగాలలో ప్రతిభ సాధించాలని పేర్కొన్నారు. బాల్యవివాహాల గురించి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేస్తారు. కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు. **వేంపల్లె** : ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ డాక్టర్ స్వర్ణలత పేర్కొన్నారు. శనివారం స్థానిక బాలికల వసతి గృహంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలిక హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాల్య వివాహాలను వ్యతిరేకించాలని కోరారు. పౌష్టి కాహారాన్ని తీసుకొని ఆరోగ్య వంతంగా ఉండాలని కోరారు. ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వేంపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్ సుబద్రమ్మ, హాస్టల్ వార్డెన్ సూజాత, విద్యార్థులు పాల్గొన్నారు.



బాలికలనుద్దేశించి మాట్లాడుతున్న ఐసిడిఎస్ పీడీ వాణి

ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం



మాట్లాడుతున్న మేకల శివార్జున

ప్రజాశక్తి - కడప అర్బన్

కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని మరిచిందని బహుజన టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకల శివార్జున సి. సుదర్శన్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సంఘ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులవలె కూటమి ప్రభుత్వం కూడా ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని మరచి ప్రవర్తిస్తుండడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక్క సంవత్సరం నాలుగు నెలలు అయినప్పటికీ, ఇంతవరకు ఉద్యోగులకు రావలసిన ఆర్థిక అంశాలపై దృష్టి పెట్టలేదని వాపోయారు. నాలుగు డిఎలు పెండింగ్ ఉన్నాయని, పిఆర్సికి సంబంధించి కమిటీ వేయలేదని, ఐఆర్ ప్రకటించలేదని, ఇది చాలా బాధాకరమని చెప్పారు. ఆర్థిక అంశాలను అమలు చేయడంలో గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం మరింత దారుణంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇలాగే వేధించడం మంచిది కాదని అన్నారు. పాలకులు తమంతట తాము పాలన బాగుందని అనుకోకూడదని ఉద్యోగులలో ఉన్న తీవ్ర నిరాశలను, బాధను గమనించాలని కోరారు. కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతగానో ప్రయత్నించారని, ఉద్యోగ ఉపాధ్యాయులు చేసిన మేలును గుర్తుంచుకోవాలని, ఏరు దాటాక తెప్ప తగలేయడం కూటమి ప్రభుత్వానికి తగదని చెప్పారు. తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమంపై దృష్టి పెట్టాలని కోరారు. శాసనమండలిలో సభ్యులు ఉద్యోగులకు రావాలసిన ఐ ఆర్, పెండింగ్లో ఉన్న డిఎలు, పిఆర్సి గురించి ఎన్నోసార్లు ప్రస్తావించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమని పేర్కొన్నారు. సమావేశంలో కడప, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యమ్. గంగరాజు, కట్టా గంగాధర్ పాల్గొన్నారు.

కథలతో పిల్లల వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి - కడప అర్బన్

పిల్లల వ్యక్తిత్వ వికాసంలో కథల పాత్ర ఎంతో ఉందని, విద్య పట్ల ఆసక్తి, పాఠశాల పట్ల అభిరుచి, వినోదం, విజ్ఞానం ఆనందం తోపాటు ఆత్మ విశ్వాసం పెంపొందిస్తుందస్తాయని ఇండక్షన్ శిక్షణ కేంద్రం కోర్సు డైరెక్టర్ వెంకటరామిరెడ్డి అన్నారు. కడప గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో కడప, రాయచోటి ఉర్దూ నూతన ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. బహుభాషా రచయిత ఉర్దూ కెఆర్పి సత్తార్ ఫైజి రచించిన ఉర్దూ కథల పుస్తకాన్ని వెంకట్రామిరెడ్డి ఆవిష్కరించి రచయితకు అభినందించారు. ఉపాధ్యాయులకు సత్తార్ ఫైజి కథల పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. సమగ్ర శిక్ష ఎఎంఒ రవీంద్ర ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల సూచనలు సలహాలు ఇస్తు ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపారు. ముఖ్య అతిథిగా ఖౌమి ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ సయ్యద్ హష్మతుల్లా తరపున ఉపాధ్యాయులకు మెమోంటోలు, బ్యాగులు బహుకరించారు. కార్యక్రమంలో ఉర్దూ కెఆర్పిలు, ఎస్ఆర్పిలు, సత్తార్ ఫైజి, షాకిర్, ఖదీర్ పర్వెజ్, అఫ్సర్, నూరుల్ అమీన్, జమీర్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రశంసించారు.


నగరంలో 'స్టాప్, వాష్ అండ్ గో'

ప్రజాశక్తి కడప అర్బన్ : తెల్లవారుజామున నిద్ర మత్తులో చోటు చేసుకునే రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలనే సంకల్పంతో ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ జిల్లాలోని జాతీయ రహదారులపై 'స్టాప్, వాష్ అండ్ గో ' కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కడప ట్రాఫిక్ ఎస్ఐ జయరాములు పర్యవేక్షణలో పోలీసులు నగరంలోని చెన్నై-కర్నూల్ నేషనల్ హైవే పైన, వైఎస్ఆర్ సర్కిల్ వద్ద అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు నిర్వహించారు. జాతీయ రహదారిపై వెళ్తున్న కార్లు, లారీలు, బస్సులు, వ్యాన్లు, తదితర వాహనాను ఆపి డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపించారు. నిద్ర మత్తు నుంచి తేరుకునేలా ఫేష్వాష్తో పాటు కొంచెం టీ కూడా తాగమని పోలీసులు తెలియజేశారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు, తదితర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యతగా గుర్తించి రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం మోడీ పాదాక్రాంతం

ప్రజాశక్తి - కడప

టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని' మత విద్వేష పాలకుడు, ప్రధాని నరేంద్ర మోడీ పాదాక్రాంతం చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబు ఎన్టి రామారావు స్థానంలో నరేంద్ర మోడీని తీసుకువచ్చారని ఆరోపించారు. అప్పట్లో ఎన్టి రామారావు మొదలుకుని చంద్రబాబు నాయుడు వరకు అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు, ముఖ్య మంత్రులను ఢిల్లీ అధిష్టానానికి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినట్లు అనవసర రాద్ధాంతం చేసేవారన్నారు. ప్రస్తుతం సిఎం చంద్రబాబు నాయుడు స్వయంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ పథకాలు, నరేంద్ర మోడీని నెత్తి కెత్తు కొని పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ ,అమిత్ షా తెలుగుదేశం పార్టీ అధిష్టానంలా మారారని ఆరోపించారు. ఈ నెల 16న నరేంద్ర మోడీని కర్నూలుకు ఆహ్వానించి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అలీఖాన్

'పాపాఘ్ని'కి జలకళ

- నదికి చేరుతున్న వరద నీరు

- ఆనందంలో రైతులు

- నదిలోకి వెళ్లరాదంటూ పోలీసుల హెచ్చరిక



పాపాఘ్ని నదికి వచ్చి చేరుతున్న నీరు

ప్రజాశక్తి - వేంపల్లె

పైతట్టు ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో పాపాఘ్ని నదికి వరద నీరు భారీగా వచ్చి చేరుతున్నాయి. దీంతో పాపాఘ్ని నది నీటితో పరవళ్లు తొక్కుతుంది. పాపాఘ్ని నదిలో ప్రవహిస్తున్న నీటిని చూసేందుకు ప్రజలు భారీ ఎత్తున వెళ్తున్నారు. పాపాఘ్ని నది వరద నీటితో కళకళలాడుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్లుగా పాపాఘ్ని నదిలో చుక్క నీరు లేకపోవడంతో వ్యవసాయ బోర్లలో నీటి శాతం తగ్గంద. పాపాఘ్ని నదిలో ఉన్న తాగునీటి బోర్లల్లో కూడ నీటి శాతం తగ్గి పోవడంతో ఇటు సాగు, అటు తాగునీటికి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నదిలో నీరు ప్రవహిస్తుడడంతో బోర్లల్లో నీటి శాతం పెరగడం జరిగిందని రైతులు అంటున్నారు. ఇంక రెండు సంవత్సరాల వరకు నీటి సమస్య ఉండదని పేర్కొంటున్నారు. శనివారం పాపాఘ్ని నదికి ఒక్కసారిగా నీరు చేరుతుండడంతో ప్రజలు నదీ పరిసరాల వద్దకు వెళ్లారాదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గతంలో నదీ ప్రవహం లేక పోవడంతో ఇసుక తవ్వకాలు అధికమై పాపాఘ్నినది అంతా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నీటిని చూసేందుకు పాపాఘ్ని నదిలోకి వెళ్లిన వారు ప్రమాదవశాత్తు గుంతల్లో పడే ప్రమాద ముందని నదిలోకి దిగరాదని సిఐ నర్సింహులు ప్రజలను కోరారు. పాపాఘ్ని నదిలోకి వెళ్లకుండా చిన్నపిల్లలను కూడ జాగ్రత్తగా తల్లిదండ్రులు పరిశీలిస్తూ ఉండాలని చెప్పారు వేంపల్లె నుంచ అలిరెడ్డిపల్లికు వెళ్లే పాత రహదారిలో నీటి మట్టం పెరిగింది. పాపాఘ్ని నదిలో ఉన్న నీటి ప్రవాహాన్ని వీరన్నగట్టుపల్లె, అలిరెడ్డిపల్లె బ్రిడ్జిపై నుండి ప్రజలు తిలకిస్తు ఆనందం పొందుతున్నారు. పాపాఘ్ని నదిలో నీటి ప్రవాహం ఎక్కువ అవుతుండడంతో వీరన్నగట్టుపల్లె వద్ద జాతీయ రహదారికి చెందిన బ్రిడ్జి పనులకు ఆకంటం నెలకొంది.



కోట మృత్యుంజయరావును సన్మానిస్తున్న అతిథులు

పర్యాటక రంగ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప బాలోత్సవం నెలవారి సమావేశంలో యోగి వేమన విశ్వ విద్యాలయం, లలిత కళల విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావుకు ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అధారిటీ ప్రకటించిన పర్యాటక రంగ అవార్డులు 2024-25 సంవత్సరానికి ఎక్సలెన్స్ ఇన్ రైటింగ్లో అవార్డు పొందినందుకు సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గుర్రాల గోపాల్ మాట్లాడుతూ డాక్టర్ కోట మృత్యుంజయ రావు ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు మీద, ఆలయశిల్పాలు, కుడ్య చిత్రాలు, హస్త కళలు వాటి విశిష్టత మీద రాసిన పరిశోధన పత్రాలు, టూరిజం అభివృద్ధికి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చిందన్నారు. నాగమునిరెడ్డి మాట్లాడుతూ పిల్లల ఆనందాన్ని, అందమైన అనుభవాలను, అపురూపమైన జ్ఞాపకాలను పిల్లలకు, మనలాంటి పెద్దలకు ప్రతి ఒక్కరికి జీవితాంతం పదిల పరుచుకునే అద్భుతమైన జ్ఞాపకాలను కడప బాలోత్సవం అందిస్తుందన్నారు. ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ కడప బాలోత్సవంలో సభ్యత్వం తీసుకున్న వారితో మండలం కమిటీలు, డివిజన్ కమిటీలు ఏర్పాటు చేసి బాలోత్సవాన్ని విస్తృతం చేస్తున్న ముందున్నారు. నవంబర్ 29,30 తారీఖులలో జరిగే బాలోత్సవంలో దాదాపు 5000 మంది పాల్గొంటారని పేర్కొన్నారు. వారికి సేవ చేసేందుకు 200 మంది దాకా జడ్జిలు, కార్యకర్తలు, వాలంటీర్లు అవసరం ఉంటుందని తెలిపారు. దానికోసం సభ్యత్వం పెంచుకుని బాలోత్సవం కమిటీ బలపడాల్సి ఉందని చెప్పారు. కార్యక్రమంలో వెంకటయ్య, సరోజ, సావిత్రి, రామసుబ్బమ్మ, సరస్వతి, మాలతి దత్త, ఎల్లేశ్వరరావు వెంకటేశ్వరచారి, పాలెం మహేష్ బాబు, రామకృష్ణారెడ్డి, కందిమల్ల రాజారెడ్డి, రాఘవేంద్ర వర్మ, రమేష్, చినరాయుడు, ఫణి రాజు పాల్గొన్నారు.

బిఆర్సి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : డిపిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్ : తిరుపతి నగరంలో నిర్వహించే బిఆర్సి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కడప జిల్లా డిపిఎం ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన యువ రైతులకు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు నేషనల్ మిషన్ న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా నాలుగు రోజులు పాటు తిరుపతిలో బిఆర్సి బయో రీసోర్స్ సెంటర్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 13 లోగా 9849900965లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

శ్రీనివాసరెడ్డికి ముస్లిం పెద్దల కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కడప అర్బన్ : వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించే ఇస్తేమా కార్యక్రమం నిర్వహణ కోసం స్థల కేటాయింపునకు అనుమతులు ఇచ్చే విధంగా కృషిచేసిన టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డికి ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం ఇస్తేమా కమిటీ, ముసిలం పెద్దలు కలిశారు. జనవరిలో కొప్పర్తి పారిశ్రామిక వాడలో మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది పాల్గొంటారన్నారు. భారీ సమూహానికి సరిపడా స్థలం చూపడంలో శ్రీనివాసరెడ్డి చొరవ చూపడంతో కలెక్టర్ అనుమతించారని కమిటీ సభ్యులు తెలిపారు. అందుకు శ్రీనివాస రెడ్డిని దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వం కళ్లు తెరిచి చూడాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను కళ్లు తెరిచి చూడాలని వైసిపి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక గూడు మస్తాన్వల్లి స్వామి వారి దర్గాలో కొట్టి కోటి సంతకాల సేకరణ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ 12 మెడికల్ కళాశాలలు ఎందరో సిఎంలు ఉన్నప్పుడు తీసుకొచ్చారని, కానీ ఐదేళ్ల వైసిపి పరిపాలనలో 17 మెడికల్ కళాశాలలు తీసుకొచ్చిన ఘనత మాజీ సిఎం జగన్మోహన్రెడ్డికికే దక్కిందన్నారు. కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, ముల్లా జానీ, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు వల్లంబాయి రుషి కేశవ రెడ్డి, ఫయాజ్, పట్టణ అధ్యక్షుడు మహేశ్వర రెడ్డి, దేవగుడి చంద్ర శేఖర్ రెడ్డి, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

జిఒ రద్దు హర్షణీయం : సిఐటియు

ప్రజాశక్తి - కడప అర్బన్



మాట్లాడుతున్న శ్రీనివాసులరెడ్డి

15 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం మూడేళ్ల కాల పరిమితి జిఒ రద్దు చేసుకున్న యానిమేటర్లకు అభినందనలు తెలుపుతున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు, కామనురు శ్రీనివాసులురెడ్డి, యూనియన్ నాయకులు చక్రపాణి పేర్కొన్నారు. శనివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానిమేటర్లు మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకోగానే తొలగించి, ఆ స్థానంలో మరొకరు నియమించాలని చెప్పే అన్యాయమైన ఆదేశాలను రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా కూటమి ప్రభుత్వం జిఒను రద్దుచేస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అధికారులు, స్థానిక రాజకీయ నాయకులపై ఆదేశాలను అడ్డుపెట్టుకుని యానిమేటర్లతో ఇప్పటివరకు గొడ్డు చాకిరి చేయించుకుని కనీస మర్యాదకూడా ఇవ్వకుండా ఇష్టానుసారం తొలగింపులకు పాల్పడ్డారని విమర్శించారు. 15 ఏళ్ళు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఇలాగే వ్యవహరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, యనిమేటర్లను ప్రభుత్వ 4వతరగతి ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పొదుపు సంఘాల పని కాకుండా ఇతర పనులేవి యానిమేటర్ల చేత చేయించకూడనే పెండింగ్ డిమాండ్లపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎపి వెలుగు విఒఎ (యనిమేటర్ల) ఉద్యోగుల సంఘం (సిఐటియు అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాగర్, నాగశేఖరరెడ్డి, చక్రపాణి, రాధ, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

టాలెంట్ హంట్ నిర్వహణ వాయిదా

ప్రజాశక్తి - కడప

ఈనెల 13 నుంచి 16 వరకు కడపలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన అండర్-12, 14, 16 19 టాలెంట్ హంట్ ఎంపికలు అనివార్య కారణాలవల్ల వాయిదా వేస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అవ్వారు రెడ్డి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి టాలెంట్ హంట్ ఎంపికలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. పై తెలిపిన అన్ని ఏజ్ ల విభాగాలకు చెందిన క్రీడాకారులు ఈ విషయాన్ని గమనంలో ఉంచుకోగలరని కోరారు.

దుర్మార్గం

ప్రజా'దృష్టి'

జిల్లాలోని ఇటీవలి ఘటనలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించాయి. నకిలీ మద్యం, పిపిపి మోడ్లో మెడికల్ కళాశాలలు, మానసిక సమస్యతో డబ్బులు ఇవ్వలేదనే కోపంతో తల్లిని గొంతు కోసిన కుమారుడి ఉదంతం విస్మయాన్ని కలిగించాయనడంలో సందేహం లేదు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి టిడిపి మాజీ నేత జయచంద్రారెడ్డి నకిలీ మద్యం స్కామ్ సూత్రధారి కావడం భయాందోళన కలిగిస్తోంది. అధికారం అండ చూసుకుని నకిలీ మద్యాన్ని యథేచ్ఛగా విక్రయిస్తూ ప్రజారోగ్యానికి పాతర వేయడం హేయనీయం. మద్యం విక్రయాలను కట్టడి చేయడం ద్వారా ప్రజా రోగ్యాన్ని పరిరక్షించాల్సిన పాలకులు ఎన్నికల ప్రచారానికి మద్యాన్ని సైతం వాడుకోవడం స్వార్థరాజకీయాలకు పరాకాష్టగా చెప్పవచ్చు. బాధ్యత కలిగిన సర్కారు మద్యనిషేధాన్ని అమలు చేసి పేదరికాన్ని రూపుమాపే ప్రయత్నాలు చేయాలి. అటువంటి ప్రయత్నాలు చేయక పోగా ఉద్దేశపూర్వకంగా మద్యాన్ని కల్తీ చేయడం ద్వారా కోట్లు దోచుకునేందుకు ఒడిగట్టడం దుర్మార్గం. పైగా నకిలీ మద్యం స్కామ్ను ప్రత్యర్థులపైకి నెట్టడం ద్వారా రాక్షస రాజకీయాలు చేయజూడడం ఏహ్యభావాన్ని కలిగిస్తోంది. సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి సర్కారుకు ఓట్లు వేసిన మద్యంప్రియుల శారీరక, మానసిక, ఆర్థిక ఆరోగ్యాల్ని బలిపీఠంపైకి ఎక్కించడం క్షంతవ్యం కాని నేరం. బాధ్యత కలిగిన పాలకులు మద్యనిషేదాన్ని అమలు చేసి సామాన్యుల, మేధా వుల ఆదరాభిమానాలను చవిచూడటానికి పాటుపడాలి. కడప, అన్నమయ్య జిల్లాలోని పులివెందుల, మదనపల్లి మెడికల్ కళాశాలలను పిపిపి మోడ్లో ప్రయివేటుకు కట్టబెట్టడంపై ఆందోళన నెలకొంది. విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావుల నిరసనల వెల్లువ పెల్లుబికుతోంది. రాజకీయాలకు అతీతంగా కూటమి సర్కారు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. ప్రభుత్వం భవనాలను నిర్మించింది. మెడికల్ కళాశాలల నిర్వహణ బాధ్యతల్ని పాలకుల తాబేదారులకు కట్టబెట్టాలనుకోవడం దారుణం. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటికీ మెడికల్ కళాశాలల ప్రారంభం దగ్గర నుంచి పిల్లిమొగ్గలు వేయడం అందరికీ తెలిసిందే. ప్రభుత్వం నిర్వాకం కారణంగా 150 మెడికల్ సీట్లను పేదవిద్యార్థులు కోల్పోయారు. ఇంతటితో సరిపెట్టకుండా పేద విద్యార్థుల వైద్యవిద్యను అభ్యసించాలనే సామాన్యుల ఆశలను మొగ్గలోనే తుంచేయాలనుకుంటోంది. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఓ యువకుడు ఖర్చులకు డబ్బులు ఇవ్వలేదనే పేరుతో తండ్రిని గదిలోకి వెళ్లనిచ్చి గడియపెట్టి తల్లి గొంతు కోసిన ఉదంతం కలకలం రేపింది. భయానక నేరానికి పాల్పడి ఏమీ తెలియనట్లు, చేయనట్లు సెల్ ఆన్ చేసుకుని పాటలు వింటూ కాలక్షేపం చేయడం విస్మయాన్ని కలిగించింది. ప్రపంచ సైక్రియాటిక్ వారోత్సవాల ముంగిట మానసిక రుగ్మత కలిగిన ఘటన చోటుచేసుకోవడం దిగ్భ్రాంతిని కలిగించింది. జిల్లాలో చోటుచేసుకున్న ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ సైక్రియాటిక్ వారోత్సవాల ర్యాలీ, ప్రదర్శనల ద్వారా సైక్రియాటిక్ విభాగం అవగాహన కార్యకలాపాల్ని పెంచాల్సిన అవసరం ఉరుముతోంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి


మాట్లాడుతున్న వెన్నపూస సుబ్బిరెడ్డి

ముసాయిదా బిల్లును వ్యతిరేకించాలి

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్ట సవరణ ముసాయిదా బిల్లు-2025 మీద రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాల కోసం కేంద్రం పంపించిందన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి కోరారు. ఆర్‌టిపిపి యూనియన్ కార్యాలయంలో శనివారం సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ఈ సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం కాకూడదని తెలిపారు. ఆమోదమైతే విద్యుత్ రంగం ప్రయివేటీకరణ అయ్యే ప్రమాదమందని వాపోయారు. ప్రభుత్వ డిస్కంలతో పాటు ప్రయివేట్ డిస్కంలు కూడా ఏర్పడి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వ విద్యుత్ రంగం నష్టాల్లోకి పోతుందని, ఉద్యోగులకు భద్రత కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో టెలికాం రంగంలోకి ప్రయివేటు సంస్థలు రావడంతో ప్రభుత్వ సంస్థ బిఎస్ఎన్ఎల్ నష్టాల్లోకి వెళ్లిపోయిందని గుర్తు చేశారు. అందువల్ల విద్యుత్ చట్ట సవరణ బిల్లును అందరూ వ్యతిరేకించాలని కోరారు.

రైతులతో ముఖాముఖి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా లైవ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం, ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రబీ సాగులో వివిధ పంటలలో చేయాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.


రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

వీధులు ఇలా.. రాకపోకలు సాగించేదెలా..?

ప్రజాశక్తి- ఖాజీపేట

మండలంలోని కొత్త నెల్లూరు గ్రామం చిన్నపాటి వర్షం వస్తే జలదిగ్బంధంలో చిక్కుకుంటోంది. వీధులు లోతట్టుమయంగా మారడంతో పాటు డ్రెనేజీ కాలవలు లేకపోవడంతో వర్షపు నీరు రోజుల తరబడి నిలిచి ఉంటుంది. ఫలితంగా దోమల బెడద అధికమైందని, విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. వర్షపు నీరు బయటకు వెళ్లేలా డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులను కోరినా ఎటువంటి చర్యలు కానరలేదని వాపోయారు. సిమెంట్ దారులు కూడా పూర్తిగా హెచ్చుతగ్గులుగా మారాయని కొత్త సిమెంట్ దారులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. వీధులలో మురుగునీరు నిలువ వల్ల రాకపోకలకు కష్టంగా ఉందన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని మూడు రోడ్ల కూడలిలో రోడ్డు దెబ్బతిందని, డ్రెయినేజీ కూడా సరిగ్గా లేదని వర్షం వస్తే నీరు నిలబడుతున్నాయని అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టి పరిష్కార మార్గం చూపాలని డివైఎఫ్ఐ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, ఉపాధ్యక్షులు సుబహాన్ తెలిపారు. శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం వస్తే మూడు రోడ్ల కూడలి నీటిమయం అవుతుందన్నారు. రోడ్డు గుంత ఏర్పడటంతో వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈ సమస్య చాలా రోజుల నుంచి ఉందని తాత్కాలికంగా సమస్యను పరిష్కరిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదని వాపోయారు. ఇప్పటకైనా సంబంధితాధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి వర్షపు, డ్రెయినేజీ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

స్కేటింగ్‌లో సత్తా చాటిన సారా ఇర్ఫాన్

- మూడు సిల్వర్ మెడల్స్‌తో మెరిసిన ఆణిముత్యం

ప్రజాశక్తి - వేంపల్లె



కడప నగరంలో ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్కేటింగ్ క్రీడల్లో ప్రొద్దుటూరుకు చెందిన సారా ఇర్ఫాన్ సత్తా చాటింది. సత్తా చాటడడంతో పాటు మూడు సిల్వర్ మెడల్స్‌ను కూడా కైవసం చేసుకొంది. 10 సంవత్సరాల వయస్సు కలిగిన సారా ఇర్ఫాన్ పట్టుదల, ఏకగ్రత పెట్టి స్కేటింగ్‌లో రాణిస్తుంది. ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ పోటీలకు సంబంధించి జిల్లా స్థాయిలో కడప నగరంలోని ఎడిఫై ఇంగ్లీష్ మీడియం ఇంటర్నేషనల్ పాఠశాలలో స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. దీంతో ప్రొద్దుటూరుకు చెందిన సారా ఇర్ఫాన్ సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నంలో నిర్వహించే పోటీలకు హాజరుతుందని విద్యార్థిని తండ్రి ఇర్ఫాన్ బాషా తెలిపారు. అండర్ - 14 ఇన్ లైన్ విభాగంలో రింగ్ - 3, రింగ్ - 4, రోడ్డు కేటగిరిలో ప్రతిభ చాటింది. పిల్లల ఆసక్తిని గుర్తించి బాల్యంలోనే వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారని సారా ఇర్ఫాన్ నిరూపించినట్లు కోచ్ నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటిల్లో తమ కుమార్తె విజయాలు సాధిస్తుందనే నమ్మకం తమకు ఉన్నట్లు విద్యార్థి తండ్రి తెలిపారు. కోచ్ నాగేశ్వరరావుకు విద్యార్థి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి- వల్లూరు


పీడీతో క్రీడాకారులు

రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్-19 ఖోఖో పోటీలకు వల్లూరు మోడల్ స్కూల్ విద్యార్థినులు కె.చంద్రకళ, ఎన్. అనిలా ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. శనివారం అన్నమయ్య జిల్లాలోని ఓబులవారిపల్లి మండలం సంజీవపురంలో ఎపిఎస్ డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఖోఖోపోటీల్లో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గంగయ్యపల్లి మోడల్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ఖోటో పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. విద్యార్థినులను పీడీ సుశీల, ఉపాధ్యాయులు అభినందించారు.

పిహెచ్‌సిలలో కనిపించని ప్రత్యామ్నాయ వైద్యులు

రోగులకు తప్పని ఇబ్బందులు


ప్రజాశక్తి -సింహాద్రిపురం



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న వైద్యులు నిరవధిక సమ్మె చేపట్టడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ వైద్యులను ఏర్పాటు చేసింది. కొన్ని పీపెచ్‌సిలలో ఆ వైద్యులు రాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ప్రభుత్వం ఒకరిని నియమించింది. ఆ వైద్యుడు సైతం రాకపోవడంతో సిబ్బంది అన్ని తామై వ్యవహరిస్తున్నారు.

ప్రత్యేక విధులు కేటాయింపు..

ఇన్ సర్వీస్ డాక్టర్లకు పీజీ సీట్లలో ప్రాధాన్యత శాతం పెంచడం తోపాటు మరికొన్ని డిమాండ్లు పరిష్కరించాలని గత నెల 30 నుంచి ప్రభుత్వ వైద్యులు సమ్మె బాట పట్టారు. దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో వైద్యుల సమస్య లేకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ వైద్యులను ఏర్పాటు చేసింది. వీరిలోనూ కొంతమంది విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


ఆస్పత్రిలో ఖాళీగా దర్శనమిస్తున్న డాక్టర్ కుర్చీ

వైద్యుడు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం..

సింహాద్రిపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రెండు రోజుల నుంచి ఆస్పత్రికి వస్తున్నప్పటికీ వైద్యులు రాలేదు. దీంతో సిబ్బంది పరిశీలించి మాత్రలు ఇస్తున్నారు.

- లక్ష్మీదేవి, సింహాద్రిపురం.

మా దృష్టికి వచ్చింది..

ప్రభుత్వం ప్రత్యామ్నాయ వైద్యుని ఏర్పాటు చేశారు. ఆ వైద్యునికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో సెలవులో ఉన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మరో డాక్టరు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

- ఖాజా మొహిద్దిన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ, పులివెందుల.

గ్రామాల్లో లోపిస్తున్న పారిశుధ్యం

విజృంభిస్తున్న జ్వరాలు పట్టని అధికారులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయి. సీతారామాపురం, నెర్రవాడ, ఖావర్‌పల్లె, సోమాపురం, దళితవాడ, పల్లవోలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. దీంతో దోమలు వృద్ధి చెంది రోగాలకు నిలయాలుగా మారుతున్నాయి. సీతారామాపురంలో ప్రధాన రహదారి వెంబడి వర్షపు నీరు నిలుస్తున్నాయి. నెర్రవాడలో డ్రెయినేజీ కాలువ ఏర్పాటు చేసినప్పటికీ వర్షపు నీరు ప్రవహించే అవకాశం లేకపోవడంతో అధికంగా నిలిచి ఉంది. పాఠశాల సమీపంలో ప్రధాన రహదారిలో రెండు చోట్ల వర్షపు నీరు నిలిచి అధ్వానంగా తయారైనది. పగలే దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. అధికారులు ఇప్పట్టికైనా స్పందించి వర్షం నీరు నిలువ లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఆ ప్రదేశాలలో వర్షపు నీరు నిలవకుండా తగు ఏర్పాట్లు చేపట్టాలి. ప్రభుత్వ భవనాలు ఇతర ప్రాంతాల్లో అవకాశం ఉన్న చోట్ల ఉపాధి నిధుల ద్వారా మట్టి తోలి గుంతలు కూర్చాల్సిన అవసరం ఉంది. వివిధ రకాల మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రదేశాలు సుందరంగా తయారయ్యే అవకాశం ఉంటుంది.


అధ్వానంగా తయారైన రహదారి

ప్రయివేట్ ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవడంలో

ఆర్‌టిఒ అధికారుల విఫలం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జిల్లాలో నిబంధనలు పాటించని ప్రయివేట్ ట్రావెల్స్‌ను తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోకపోవడంతో రోడ్డు రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వరుసగా ప్రయవేటు ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు మేరీ కుమార్, విశ్వనాథ్ తెలిపారు. శనివారం ప్రొద్దుటూరు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు రవాణా శాఖ అధికారులు ప్రయివేటు ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ప్రయివేటు ట్రావెల్స్ బస్సులు ఫిట్నెస్ సరిగ్గా లేకపోవడంతో వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. శుక్రవారం ఎర్రగుంట్ల వద్ద ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు బ్రేక్ ఫెయిల్ అయిన సంఘటన చూశామన్నారు. ే ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరుగలేదన్నారు. ఇదే రీతిలో గతంలో కడప జిల్లా ప్రయివేవేటు బస్సు తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన గుర్తు చేశారు. పండుగ సీజన్‌లో ప్రజల వద్ద నుండి వేల రూపాయలు ఛార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. అధిక ఛార్జీల వసూలు, బస్సు ఫిట్నెస్ సమస్య, డ్రైవర్లపై ఒత్తిడి వంటివి రోడ్డు రవాణా శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎక్కడా చర్యలు తీసుకున్న పరిస్థితి కనపడలేదని వాపోయారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. వరుసగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

కడప అర్బన్ : జిల్లాలో నిబంధనలు పాటించని ప్రయివేట్ ట్రావెల్స్‌ను తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోకపోవడంలో రోడ్డు రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులు ఫిట్నెస్ సరిగ్గా లేకపోవడంతో వరుసగా ప్రమాదాలుచోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ట్రావెల్స్ బస్సు ను తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

సరైన గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం మైదుకూరులోని వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రూ. 1200లతో రైతుల నుంచి ఉల్లిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఎక్కడా ఒక క్వింటా కొనుగోలు చేయలేదన్నారు. ధరలు లేక రైతులు ఉల్లిగడ్డలను నీళ్లలో పడేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేవలం కర్నూలు జిల్లాకు మాత్రమే రైతులను నష్టపరిహారంగా హెక్టారుకు రూ. 50వేలు అందించేందుకు జిఒ విడుదల చేశారని, కడప జిల్లా రైతులు ఏం అన్యాయం చేశారని ప్రశ్నించారు. టిడిపి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేసేలా చూడాలన్నారు. గతంలో ఉల్లి రైతులను ఆదుకునేందుకు ప్రత్యేకంగా రూ. 5 కోట్లు మంజూరు చేయించామన్నారు. మైదుకూరు మున్సిపాలిటీకి గత ప్రభుత్వంలో రూ. 74 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. నష్టాలతో ఇబ్బందులు పడుతున్న ఉల్లి రైతులను కలిసి సమస్యలను తెలుసుకుంటుంటే టిడిపి నాయకులు రాజకీయాలు చేస్తున్నామని మాట్లాడడం సరికాదన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలల సంరక్షణ కోసం కోటి సంతకాల సేకరణకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్.ఆర్. బాల నరసింహారెడ్డి, లింగన్న, షరీఫ్, సుధాకర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

రైతుల ప్రయోజనం కోసమే 'ధన్ ధాన్య కృషి యోజన'

ప్రజాశక్తి - చింతాకొమ్మదిన్నె

రైతుల ప్రయోజనం కోసమే పిఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె.అంకయ్యకుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన, పప్పు ధాన్యాల ఆత్మనిర్భరత మిషన్ ప్రారంభోత్సవ ప్రత్యక్ష వీక్షణా కార్యక్రమన్ని రైతుల ప్రయోజనార్ధం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ రూ.24 వేల కోట్ల వ్యయంతో కూడిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ముఖ్య లక్ష్యం దేశవ్యాప్తంగా తక్కువ ఉత్పాదకత కల్గిన 100 జిల్లాల్లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబింప చేయడం ,పంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంటకోత తర్వాత నిల్వను పెంచడం వంటివి ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా రైతుకు తక్కువ ధరకే వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, వ్యవసాయ సేవలను తక్కువ ధరకే రైతు సోదరులు పొందవచ్చునని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం కరువుకాటకాలతో తినడానికి తిండిలేక చాల దుర్భర స్థితిలో ఉండేవాళ్లమని, హరిత విప్లవం ద్వారా ఆహార ధాన్యాల స్వయం సమృద్ధి సాధించామని తెలియజేశారు. ఒకప్పుడు జిల్లాలో వేరుశనగ, కంది,కుసుమ, ప్రొద్దుతిరుగుడు వంటి పంటలను విస్తారంగా సాగు చేసేవారని ప్రస్తుతం విస్తీర్ణం చాల తగ్గిందని చెప్పారు. జిల్లాలో విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలని వ్యవసాయ సిబ్బందికి సూచనలను ఇచ్చారు. కార్యక్రమంలో ఆత్మ పథకం సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా ఎపి సీడ్స్ మేనేజర్ సంపత్ కుమార్, ప్రకృతి వ్యవసాయ పథకం ఉప సంచాలకులు వసంత కుమారి, కెవికె శాస్త్రవేత్తలు ప్రశాంతి, వి. శిల్పకళ, టి. మహేష్ బాబు, ఎస్. మానస, ఐ. సురేష్ కుమార్ రెడ్డి, గిరీష్ కుమార్, వివిధ వ్యవసాయ డివిజన్ల సహాయ వ్యవసాయ సంచాలకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అంకయ్యకుమార్


నూతనంగా ఎంపికైన వారితో మండల కన్వీనర్

పార్టీ పదవుల్లో యువతకే మొదటి ప్రాధాన్యత

- టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

మండల స్థాయిలో పార్టీ అధిష్టానం నియామకం చేపట్టిన పార్టీ పదవుల్లో ఎక్కువగా యువతకే ప్రాధాన్యత ఇచ్చినట్లు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో పదవులు పొందిన యువతను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి సహకారంతో వేంపల్లె టిడిపి మండల కమిటీలో యువతకు ప్రాధాన్యత ఇచ్చి మండల స్థాయి పదవులు ఇచ్చినట్లు చెప్పారు. టిడిపి మైనార్టీ మండల కన్వీనర్‌గా తెలంగాణ వలి, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా యాసిన్, పట్టణ అధ్యక్షుడిగా నామా వేమకుమార్, తెలుగు యువత అధ్యక్షుడిగా కుప్పాలపల్లె చందు, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడిగా గంగధర్ రెడ్డి, బిసి మండల కన్వీనర్‌గా మెస్త్రీ రమణను ఎన్నుకున్నట్లు తెలిపారు. తననూ టిడిపి అధిష్టానం మళ్లీ రెండవ సారి మండల కన్వీనర్‌గా ఎన్నిక చేసిందన్నారు. తన ఎన్నికకు సిఎం చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పులివెందుల ఇన్‌ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డికి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డికి, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో వేంపల్లె మండలంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పట్టణంలో అసంపూర్తిగా నిలిచిన రోడ్డు పనులను టిడిపి కూటమి ప్రభుత్వ పాలనలోనైనా పూర్తి చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో- ఆర్డినేటర్ రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు దాదాపీర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పులివెందుల రోడ్డులో అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్డును ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలతో పరిశీలించి ఆగి పోయిన పనుల వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో మొదలు పెట్టిన పనులు ఆగిపోయ్యాయని చెప్పారు. రోడ్డు పనులు ఆగిపోవడంతో ప్రజలు, వాహనదారులుందరూ చాలా అవస్థలు పడుతున్నారని చెప్పారు. పనులు అసంపూర్తిగా నిలిచి పోవడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రారంభించడంతో పనులు అన్ని ఆగిపోయాయని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం పోవడంతో కాంట్రాక్టర్లు కూడ పనులు చేయకుండా వదిలేశారన్నారు. ప్రస్తుతం ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం కూడ పనులు మొదలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నట్లు చెప్పారు. 8 నెలలు ముందే కాంట్రాక్టర్లుకు రూ. 7 కోట్ల నిధులు టిడిపి కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని గొప్పలు చెప్పుకోవడం తప్పా పనులు మాత్రం మొదలు పెట్టలేదని ఆరోపించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డు పనులు పూర్తి అయ్యే విధంగా కూటమి నేతలు చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ తరపున కోరుతున్నట్లు చెప్పారు కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు ఫీరుబాష పాల్గొన్నారు.

టిడిపి పట్టణ అధ్యక్షుడిగా వేమాకుమార్

ప్రజాశక్తి - వేంపల్లె



టిటిడి పట్టణ అధ్యక్షులుగా నామా వేమకుమార్‌న అధిష్టానం ఏకగ్రీవంగా నియమించింది. వేంపల్లెలోని సంఘం వీధికి చెందిన వేమకుమార్ గత ఎన్నికల్లో టిడిపి పార్టీ కోసం కష్టపడి పని చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్ని కార్యకర్తలను ప్రోహించారు. తనపై నమ్మకం ఉంచి టిడిపి అధిష్టానం ఇచ్చిన పదవికి వన్నె తెస్తానని వేమకుమార్ తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డికి, మండల పరిశీలకులు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతో వేంపల్లెలో పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. ప్రతి టిడిపి కార్యకర్తా పార్టీ ఆదేశించిన కార్యక్రమాల్లో పాల్గొన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు.


ప్రతిభ చాటిన విద్యార్థులతో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో వేంపల్లె శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. మండలస్థాయి అండర్-14, అండర్-17 వాలీబాల్, ఖోఖో, చెస్, బ్యాడ్మింటన్ , యోగా, షాట్ పుట్, జావిలిన్, డిస్కస్, హై జంప్ వంటి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన 35 మంది విద్యార్థులు ప్రతిభను కనబరిచి డివిజనల్ స్థాయికి ఎంపిక అయినట్లు చెప్పారు. క్రీడా పోటీల్లో విద్యార్థులు విజయం సాధించేందుకు పిఇటలు కృష్ణప్రసాద్, జ్యోతి ప్రకాష్, షేక్ నియాజ్, నాగరాజు కృషి చేశారని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న రితేష్‌రెడ్డి

వివాహ వేడుకల్లో రితేష్‌రెడ్డి

ప్రజాశక్తి-కసలపాడు

మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన ఎపి రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు సోదరి కుమార్త శిరీష, వెంకట్ వివాహ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌కుమార్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వేడుకల్లో బొజ్జ రోశన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శిరీష, వైస్ చైర్మన్ బసి రెడ్డి రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు : ప్రముఖ న్యాయవాది సుమంత్‌కుమార్ తన తల్లి చంద్ర లీలమ్మ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరచిపోకూడదన్నారు. తమ బాల్యంలో వారు ఎంతో కష్టపడి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిద్దారని ఆయన అన్నారు. వృద్ధులను గౌరవించాలని, తోచిన సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది బాలాజీ, చిట్టిబాబు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.